

..2వ పేజీలో

జాతీయ జెండాను ఇలా కూడా ఎగరేయవచ్చా ?

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 27 శనివారం సంపుటి : 28 సంచిక : 21

# బూత్ కమిటీలు ప్రభావవంతంగా పనిచేయాలి

**- మాజీ ఎమ్మెల్యే కందుల**



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ ప్రతినిధులు ప్రభావవంతంగా పనిచేయడంవల్లే టిడిపి అధికారంలోకి వస్తుందని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బూత్ కమిటీలు ఇప్పటి నుండే తమకు కేటాయించిన ఓటర్లతోటి మమేకమై పార్టీ విజయంకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కొనకనమిట్ల మండలం గార్లదిన్నె, నాగిరెడ్డి పల్లె గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ బూత్‌కమిటీలు ప్రతి ఇంటిని సందర్శించాలని రాబోయే ఎన్నికలకు వచ్చే రెండు నెలలు చాలా కీలకమని ప్రతి ఒక్కరూ తమ శక్తి మేర పనిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోరబోయిన బాబురావు,నాలి బాలయ్య, జవ్వాజి బాషాపతి,ఆయా బూత్ కమిటీ సభ్యులు, గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎస్పీ మలిక గార్గ్**



అగ్ని న్యూస్, ఒంగోలు: 75వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గార్గ్ జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో మువ్వన్నెల జాతీయపతాకాన్ని ఎగురవేసి జండా వందనం సమర్పించారు. అనంతరం జిల్లా పోలీస్ సిబ్బందికి,

..2వ పేజీలో

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి,తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జెండా ఎగురవేసి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.రాజ్యాంగం రచనలో కృషి చేసిన మహనీయులను స్మరించుకున్నారు.

..2వ

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ లో కందుల విఘ్నేష్ రెడ్డి



అగ్ని న్యూస్, తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కుమారుడు కందుల విఘ్నేష్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులతో కందుల విఘ్నేష్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. కందుల విఘ్నేష్ రెడ్డి వెంట తర్లుపాడు మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, వాణిజ్య విభాగ కార్యదర్శి పుచ్చనూతల గోపినాథ్,ఒంగోలు పార్లమెంటరీ విభాగం ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య,తర్లుపాడు మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్,మాజీ ఎంపీపీ ఏసుదాసు,చెన్నారెడ్డి పల్లె గ్రామ తెలుగుదేశం నాయకులు అరికట్ల వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి , తర్లుపాడు మండల సీనియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య,తిమోతి,టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుఱ్ఱపుశాల నరసింహ, తర్లుపాడు మండల ఐటీడీపీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామిని దర్శించుకున్న వైసీపీ అధ్యక్షులు జంకె



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని రాజంపల్లి లో వెలిసిన తిరుమలనాథ స్వామిని జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకే వెంకట రెడ్డి దర్శించుకున్నారు. పెద్దారవీడు మండల మాజీ ఎంపీపీ చిన్న కోటి రెడ్డి, శేష సేనారెడ్డి,మూల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రాజులయ్య తదితరులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## జాతీయ జెండాను ఇలా కూడా ఎగరేయవచ్చా ?

అగ్ని న్యూస్, తర్లుపాడు: తర్లుపాడు మండలం మీర్జాపేట సచివాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగరవేసిన తీరును చూస్తే దేశభక్తి కలిగిన సామాన్య పౌరులే కాకుండా దారిన పోయే సామాన్యుడు సైతం నివ్వెర పోవాల్సిందే. 75వ గణతంత్ర వేడుకలను ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల్లో ఎంతో భక్తితో నిర్వహిస్తారు.అయితే మీర్జాపేట సచివాలయంలో జెండా ఎగురవేసిన తీరు ఏమాత్రంస్వాగతించదగ్గది కాదు.ఇట్లాంటి నిర్లక్ష్య ధోరణి వహించిన అదకారులపై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని దేశభక్తి కలిగిన గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో మేధావులు, త్యాగధనులు కష్టపడి మన రాజ్యాంగాన్ని రచించారని, అతిపెద్దప్రజాస్వామ్య భారతదేశ రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందని, ఆ రోజు నుంచి ప్రతి ఏటా మనం గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటామని, రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలని, ముఖ్యంగా పోలీసు సిబ్బంది భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కులను కాపాడుటకు పాటుపడాలని పేర్కొన్నారు. నిబద్ధతతో, నిష్పక్షపాతంగా ప్రజల హక్కులను కాపాడుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలీస్ సిబ్బంది సమిష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. జెండా వందనం అనంతరం ఎస్పీ మలిక గార్గ్,సిబ్బంది, పిల్లలకు స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డియస్పి డియస్పి బి.మరియదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, ఎఆర్ డియస్పి వెంకటేశ్వరరావు, డిపిఓ ఏఓ యం.సులోచన, ఐసిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ భీమా నాయక్, ఆర్ఐ సీతారామిరెడ్డి, డిపిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెప రెపలాడిన మువ్వన్నెల జెండా



అగ్ని న్యూస్, తర్లుపాడు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలంలో ఎంపీడీఓ నరసింహులు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్ హామీద్,తర్లుపాడు విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖాధి కారి సుజాత, తర్లుపాడు రక్షకభట నిలయంలో ఎస్ ఐ వేముల సుధాకర్,జాతీయజెండాను ఎగురవేశారు.అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు గురించి వివరించారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

అగ్ని న్యూస్, మార్కాపురం

**కమల కాన్సెప్ట్ స్కూల్ లో....**

స్థానిక కమల కాన్సెప్ట్ స్కూల్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి కమల విద్యాసంస్థల కరెస్పాండెంట్ పి. పవన్ కుమార్, కమలా కాన్సెప్ట్ స్కూల్ హెడ్ మాస్టర్ యమ్.పి.పుల్లయ్య లు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సముపార్జనలో తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులను ప్రపంచంలో అతి పెద్ద రాజ్యంగ రూపకల్పనలో ముఖ్య పాత్ర వహించిన నాయకులను కొనియాడారు. వారి ఆశయాల సాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని తెలిపారు. మన దేశ అభివృద్ధిలో అంబేద్కర్ ల వంటి నాయకుల కృషిని మరువరాదని తెలిపారు. పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని , విద్యార్థులకు రిపబ్లిక్ డే సందర్భంగా బహుమతులు అందచేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమములు అలరించాయి. ఉపాధ్యాయులు , విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సహంగా పాల్గొన్నారు.

**వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో...,**

వి207 ఏ, 1036 వాసవి క్లబ్ యూత్ వారి ఆధ్వర్యంలో జడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలలో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన 33 మంది విద్యార్థులకి సిల్వర్ మెమెంటోని అందచేయడం జరిగింది. ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కే పీ నాగార్జున రెడ్డి,మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల,వైస్ చైర్మన్ ఇస్మాయిల్, కౌన్సిలర్ డాక్టర్ కనకదుర్గ, నాయకులు,ఉపాధ్యాయ సిబ్బంది క్లబ్ ప్రెసిడెంట్ డా బైసాని శ్రీను పి హెచ్ డి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ ,పుల్లారావు, జాయింట్ సెక్రటరీ ప్రదీప్, జాయింట్ ట్రెజరర్ మహేష్. జడ్ సి ఎన్ వెంకటేశ్వర్లు, ఆర్ ఎస్ ఎస్ కేశవ రావు లు పాల్గొన్నారు.

**గాంధీ పార్కులో.....**

మార్కాపురం పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల గాంధీ పార్కు నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్,శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్కులో గల గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి జండా వందనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలాల పుణ్యమే భారతదేశానికి స్వాతంత్రం చేకూరి ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోగలుగుతున్నామని అన్నారు. పట్టణంలోని ప్రజలకు దేశభక్తిపై అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు గడియార స్తంభం నందు జాతీయగీతం వినిపించే విధంగా ఏర్పాటు చేశామని, ప్రతిరోజు జనగణమనకమిటీ సభ్యులు దేశాన్ని గౌరవిస్తూ సెల్యూట్ చేయడం ఎంతో ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అందరికీ అల్పాహారవిందును అందించారు.ఈ కార్యక్రమంలో జనగణమన కమిటీ సభ్యులు, శ్రావణి హాస్పిటల్ సిబ్బంది, పట్టణంలోని పలువురు ప్రముఖులు,పాల్గొన్నారు

**వాసవి విద్యానికేతన్ లో..,**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఏ రంగయ్య, ఏఓ కే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రాందాస్ నాయక్ జెండా వందన సమర్పణ గావించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తమ బాధ్యత తెలుసుకుని లక్ష్యాలను ఏర్పరచుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరంవిద్యార్థులు నృత్యాలు పిరమిడ్లను తిలకించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నారాయణం లావణ్య, ఇన్చార్జులు సుస్మితా సుకన్యలుఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలను ఉద్దేశి

**దరిమడుగులో....**

మండలం లోని దరిమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు ఎం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జెండా వందన సమర్పణ గావించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.
విద్యార్థులు తమ బాధ్యత తెలుసుకుని లక్ష్యాలను ఏర్పరుచుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి గణతంత్ర దినోత్సవానికి ఉన్న వ్యత్యాసాన్ని వివరించారు. పిల్లలందరికి మిఠాయిలు పంచి జాతీయ గీతం తో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఇడుపూరు ఎంపీటీసీ కవలకుంట్ల పేతురు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గుమ్మ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు గుమ్మ నాగార్జున బట్టగిరి వెంకటరెడ్డి, బట్టగిరి లక్ష్మీనారాయణ, ముదిరెడ్డి రమేష్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**ఎంపీడీఓ కార్యాలయంలో....**

మార్కాపురం ఎంపీడీఓ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీ ఎల్‌డీవో బీవీఎన్ సాయికుమార్ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమానత్వం,సామాజిక మరియు ఆర్థిక న్యాయం సహా రాజ్యాంగం యొక్క ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని చందన కోరారు. దేశానికి మంచి పేరు తీసుకురావడానికిప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. స్వాతంత్ర్యం సాధించి భారతదేశాన్ని గణతంత్ర రాజ్యంగా తీర్చిదిద్దడంలో జాతీయ నాయకుల పాత్రను ఎంపీపీ అరుణ వివరించారు.జెండా ప్రాముఖ్యతను సాయికుమార్ వివరించారు రాజ్యాంగం, ప్రీయంబుల్ ప్రాముఖ్యత గురించి చందన వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోరెడ్డి అరుణ, ఎంపీడీఓ తోట చందన, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ నల్లబోతుల కొండయ్య, మండల అధికారులు, డి ఈ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.








# ఘనంగా గణతంత్ర వేడుకలు

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో 75 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ అనంతరం మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు.తదుపరి విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వర్తించిన సచివాల సిబ్బంది, నగర పంచాయతీ శానిటేషనే మరియూ ఇంజనీర్ గ్ విభాగం వాలంటీర్స్ కి గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా ఉత్తమ అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఆర్ది రామకృష్ణారావు, కాతా దీపిక, నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది,వార్డు సచివాల సిబ్బంది ,వార్డు వాలంటీర్స్ ,వార్డు కౌన్సిలర్స్, కో- ఆప్షన్ సభ్యులు మొదలైన వారు పాల్గొన్నారు.

## గిద్దలూరు మెప్మా కార్యాలయంలో ...,

75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెప్మా గిద్దలూరు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెప్మా గిద్దలూరు పట్టణ అధ్యక్షురాలు బెల్లం రమాదేవి జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెరిక జయరావు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర ఉద్యమకారుల పుణ్యఫలితంగా నేడు మనము గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. సిటీ మిషన్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మనం ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్క పౌరుడు భారతదేశ సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తూ రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.నేటి నుండి స్వయం సహాయక సంఘాల సమావేశాలలో ఓటు హక్కు వినియోగం ఉపయోగాలు ఆవశ్యకతను సమాఖ్య రిసోర్స్ పర్సన్లు సభ్యురాళ్లకు తెలిపి వారికి ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ తీర్మానాలు చేస్తారన్నారు.

## కంభం ఎంపీడీవో కార్యాలయంలో...

స్థానిక కంభం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజ్యాంగం అమలు అయినా రోజు గణతంత్ర దినోత్సవం వేడుకలుజరుపుకుంటామని ఎంపీడీవో ప్రసాద్ అన్నారు. అనంతరం ఉత్తమ ఎంపీడీవో గా ఎంపికైన ప్రసాద్ ను ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర ఐ టి ఐ లో...

స్థానిక వెంకటేశ్వర ఐ టి ఐ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐటిఐ కరస్పాండెంట్ మద్దికట్ల దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కాలేజీ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ముందుగా జెండా ఆవిష్కరించిన ఎం దివాకర్ విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎందుకు చేసుకుంటాము, గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాధవి గారు కాలేజీ సిబ్బంది శేఖర్ బాబు కృష్ణారెడ్డి రాజేష్ కుమార్ అలగ్జాండర్ అమర్నాథ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.







## అరాచకాలు పోవాలంటే సైకిల్ రావాలి




అగ్ని న్యూస్, మార్కాపురం:అరాచకాలు పోవాలంటే సైకిల్ రావాలనీ కందుల విగ్నేష్ రెడ్డి తెలిపారు. మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి ,మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి ఇంచార్జ్ కందుల రామిరెడ్డి తనయుడు కందుల  రోహిత్ రెడ్డి మార్కాపురం మండలం లోని రాయవరం స్టేషన్ గ్రామం లో  భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి అరాచకాలను వివరిస్తూ సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలని 2024 సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ యోగక్షేమాలను కనుక్కొని  రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్  పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు.కార్యక్రమం లో మండల తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## రా కదలిరా సభను బాధ్యతగా తీసుకుని జయప్రదం చేయాలి

### - దామచర్ల జనార్దన్



అగ్ని న్యూస్, ఒంగోలు:రా కదలిరా సభను బాధ్యతగా తీసుకుని జయప్రదం చేయాలనీ ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు 28న నెల్లూరు నగరంలో రా కదిలిరా బహిరంగ సభ ఏర్పాటు చేయుచున్న సందర్భంగా కావలి నియోజకవర్గం పరిశీలకులుగా ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ను నియమించారు.దీంతో ఆయన శుక్రవారం సాయంత్రం కావలిలో నియోజకవర్గ ఇంచార్జి మాలేపాటి సుబ్బయ్య నాయుడు,ఇతర నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ మన అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు కదిలిరా బహిరంగ సభను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని పెద్ద ఏత్తున ప్రజలను పాల్గొనెలా చేయాలని కోరారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## షంషీర్ కు శుభాకాంక్షలు తెలిపిన రామడుగు బ్రదర్స్



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం ఎయంసీ చైర్మన్ గా ఎంపికైన మీర్జా షంషీర్ ఆలీబేగ్ ను మార్కాపురం ఆర్యవైశ్య ప్రముఖులు, రామడుగు బ్రదర్స్ శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రామడుగు రమేష్, రామడుగు గోపి, రామడుగు వెంకటేశ్వర రావు లు కలిసి దుశ్శాలువాలతో, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## అంగన్వాడీ కేంద్రం లో గణతంత్ర వేడుకలు



అగ్ని న్యూస్, మార్కాపురం: వాసవి వనిత క్లబ్ మార్కాపురం ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అంగనవాడి స్కూల్లో ఘనంగా జరిగాయి. పిల్లలకు స్వీట్ పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సూరే శ్రీదేవి, ట్రెజరర్ పరుచూరి ధనలక్ష్మి, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్( మల్టిపుల్) నారాయణ తులసి స్వప్న, రీజనల్ సెక్రెటరీ సూరే కేశవరావు, జోన్ చైర్మన్ తడికమళ్ళ పద్మ, సీనియర్ నాయకురాలు బైసాని అన్నపూర్ణ ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలకు ప్రశంస పురస్కారం

## - కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రాలు

(అగ్ని న్యూస్ డెస్క్, ప్రకాశం జిల్లా)

జిల్లాలో పలు కార్యాలయాలలో వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు వారు అందించిన ఉత్తమ సేవలను గుర్తించి శుక్రవారంగణతంత్ర దినోత్సవం సందర్భంగా వారికి అవార్డులను, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అందజేశారు. త్రిపురాంతకం పరిధిలో 108 విభాగంలో పనిచేస్తున్న 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మాలపాటి ఆదినారాయణకు ఉత్తమ ఈఎంటిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును (ప్రశంసా పత్రం)బహూకరించడం జరిగింది. 108 ప్రకాశం జిల్లా మేనేజర్ ఎస్. విజయ్ కుమార్, పొదిలి డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ రాజేంద్రప్రసాద్,తన తోటి 108 సిబ్బంది ఆదినారాయణను అభినందించారు.

**ఉత్తమ సీసీ గా సుబ్బారావు**

మండల స్థాయి అధికారులకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్న మార్కాపురం సబ్ కలెక్టర్ సి సి సుబ్బారావుకు ఉత్తమ ప్రశంశా పత్రం కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.శ్రీ త్రిపురాంతకేశ్వర బాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి అందించిన ఉత్తమ సేవలకు గానూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,దేవాదాయ శాఖ అధికారి శ్రీ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డిల చేతుల మీదుగా

**ఉత్తమ ఈవో అవార్డును అందుకున్నారు.**

గిద్దలూరు మండలం సంజీవ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ మెడికల్ ఆఫీసర్ షేక్ . సుమయ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలకు అనునిత్యం ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విధి నిర్వహణలో చేస్తున్న సేవలను జిల్లా లో ఉన్నతాధికారులు, ప్రభుత్వం గుర్తించి ఉత్తమ వైద్యాధికారినిగా జిల్లా డీఎంహెచ్వో రాజ్యలక్ష్మి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

**ఉత్తమ వి ఆర్ ఏ గా దూదేకుల ఖాసీం**

మార్కాపురం మండలం భూపతిపల్లి గ్రామ విఆర్ఏ గా పనిచేయుచున్న దూదేకుల ఖాసీం ఉత్తమ విఆర్ఏ గా జిల్లా కలెక్టర్, మార్కాపురం సబ్ కలెక్టర్ ల చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నారు.

**ఉత్తమ విఆర్వో గా సుబ్బారామిరెడ్డి**

మార్కాపురం మండలంలోని వేములకోట సచివాలయంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ విఆర్ఓ అవార్డును అందుకున్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోగా విధులు నిర్వహిస్తున్న ఎం.వీ. కృష్ణారెడ్డి పనితీరుకు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా అధికారుల సహకారంతో వివిధ రకాల సేవలను ప్రజలకు అందిస్తూ ప్రజలు, ఉన్నత అధికారుల ప్రశంసలు పొంది ఉత్తమ తహశీల్దార్ గా నిలిచారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు,మండల ప్రజలు అభినందించారు.

**ఉత్తమ సర్పంచిగా గౌతమి గోపాల్ రెడ్డి**

మార్కాపురం మండలంలోని దరిమడుగు ఉత్తమ పంచాయతీగా ఎన్నికైన సందర్భంగా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రకాశం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సభా వేదికపై ఉత్తమ సర్పంచి అవార్డును గౌతమి గోపాల్ రెడ్డి కి అందించారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, అభిమానులు, అభినందించారు.

**ఉత్తమ సి హెచ్ ఓ గా అవార్డ్ షేక్ ముంతాజ్**

గిద్దలూరు మండలం కృష్ణం శెట్టి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సి హెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న షేక్ ముంతాజ్ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలకు అనునిత్యం ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విధి నిర్వహణలో చేస్తున్న సేవలను ఉన్నతాధికారులు, ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సి హె చ్ ఓ గా ఒంగోలులో గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐఏఎస్ మరియు డీఎంహెచ్వో రాజ్యలక్ష్మి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలు మరియు వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

**ఉత్తమ గృహ నిర్మాణ ఉప కార్య నిర్వాహక ఇంజినీర్ గా అందే పవన్**

గృహ నిర్మాణ మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ విజయవాడ వారి నుండి గృహనిర్మాణ సంస్థలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి ఉత్తమ గృహ నిర్మాణ ఉప కార్య నిర్వాహక ఇంజినీర్ గా అందే పవన్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు, అధికారులు, తోటి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

**ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన అంబయ్య శాస్త్రి**

పెద్దారవీడు మండల పరిషత్ లో సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న అంబయ్య శాస్త్రి ను గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రకాశం జిల్లాలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన సభా వేదికపై ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ అవార్డు ను అందించారు.ఈ సందర్భంగా ఆయనను పలువురు పంచాయతీ సెక్రెటరీ లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు అభినందించారు.

**ఉత్తమ ప్రధానోపాధ్యాయులు గా చంద్ర శేఖర రెడ్డి**

మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులు గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.







# ఉత్తమ సేవలకు ప్రశంస పురస్కారం


























Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)